క్లుప్తంగా

సుర్జాపూర్‌లో వైద్యశిబిరం

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని తిరుమల నర్సింగ్‌హోం సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు వేణుగోపాలకృష్ణ, నాగరాజు సుమారు 400 మందికి గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బూసి నరేందర్, అన్న హరీశ్, బక్కశెట్టి అశోక్, రేండ్ల రాజేందర్, జంగిలి రాజేందర్, మంగ్లారపు రాజేందర్, రాకేశ్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం

భైంసాటౌన్: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం భైంసా యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న సమక్షంలో భైంసా యూనిట్ అధ్యక్షుడిగా బి.నాగనాథ్, కార్యదర్శిగా ఎస్.భాస్కర్‌రావు, ఆర్థిక కార్యదర్శిగా మొయినుద్దీన్, అసోసియేట్ అధ్యక్షుడిగా మాణిక్‌రావు, ఉపాధ్యక్షులుగా వినాయక్‌రావు, నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకటేశ్ తదితరులను ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న సత్తన్న

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లిలో నిర్మించే ముక్తినాథ వైద్యనాథేశ్వర ఆలయానికి గ్రామానికే చెందిన దాతలు ఆదివారం భారీగా విరాళాలను అందజేశారు. ముష్కెరి మహేందర్ రూ.55,116, కాలేరి శ్రీనివాస్ రూ.50,116, తుదిగేని రాజలింగం రూ.51,116, మంగ్లారపు రాజమల్లు రూ.50,116, ఎడ్ల రాజేశ్వర్ రూ.50,116, కొ ప్పుల సత్తన్న రూ.50,116, అమంద సత్తన్న రూ.50,116 అందించినట్లు ఆలయ కమిటీ, వీడీసీ నాయకులు తెలిపారు.

సాఠే జయంతి



నివాళులర్పిస్తున్న సభ్యులు

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం



సన్మానిస్తున్న సభ్యులు

ముథోల్: ముథోల్‌లో మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా లోలం భూమన్న, అధ్యక్షుడిగా షఫీ ఉల్లాఖాన్, ప్రధాన కార్యదర్శిగా పీసర శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కోలేకర్ పోతాజీ, సహాయ కార్యదర్శిగా మల్లెపూల ఓమేశ్, కోశాధికారిగా పీసర మహేందర్‌గౌడ్, సలహాదారులుగా రామారావు, చంద్రమణి, సభ్యులుగా మురళి గౌడ్, రాజేశ్వర్, తజుముల్ మైహ్మద్, ఎంఏ ఖలీక్, మహ్మద్ హైదర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు సభ్యులు సన్మానించారు.

ఈరోజు

బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

ఖానాపూర్: బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మే రకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ఉపేందర్, మనోజ్ తెలిపారు. పట్టణంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని.. కొత్త పెన్షన్లు, పంటలకు నష్టపరిహారం చెల్లించడంలోనూ విఫలమైందని పేర్కొన్నారు. ధర్నా జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులతోపాటు ప్రజలు, రైతులు రావాలని కోరారు.

విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్: నర్సాపూర్(జి) మండలకేంద్రంలోని బోయవాడ, పోస్టాఫీస్, పోలీస్‌స్టేషన్, ఎస్ బీఐ, జియో ఆఫీస్ ఏరియాల్లో సోమ, మంగళ వారాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయకుడి శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నామని.. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

శిథిల ‘బడి’



పెచ్చులూడుతూ ఉరుస్తున్న తరగతి గది



హెచ్‌ఎం గదిలో వర్షాలకు దెబ్బతిన్న పైకప్పు, గోడలు



బడి వెనకాల పెరిగిన పిచ్చిమొక్కలు

జిల్లాకేంద్రంలోని బంగల్‌పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం ప్రమాదకరంగా మారింది. తరగతి గదులు శిథిలావస్థకు చేరి చిన్నపాటి వర్షాలకే ఉరుస్తున్నాయి. ప్రస్తుతం రెండు గదులు, వరండాలోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాల ఆవరణ పిచ్చిమొక్కలతో నిండిపోగా పాములు, విషపురుగులు సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. నాలుగేళ్ల కిందట 150 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రస్తుతం 30 మంది చిన్నారులే చదువుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

గుంతలతో భయం భయం



కడెం: మండలంలోని బెల్లాల్ క్రాస్ రోడ్డు నుంచి పెద్దబెల్లాల్, చిన్నబెల్లాల్ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాలకు నీరు నిలువడంతో గుంతలు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు అదుపు తప్పి కిందపడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వాన రోడ్లపై ప్రయాణమెలా?



దేగాం-ఇలేగాం మధ్య గుంతలమయంగా మారిన బీటీ రోడ్డు

- రాకపోకలకు ప్రజల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

భైంసారూరల్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షాలకే ఈ రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. మరమ్మతులు చేపట్టాలని అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

దెబ్బతిన్న రోడ్ల వివరాలు..

మండలంలో ప్రధానంగా దేగాం–ఇలేగాం గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది. ఇలేగాం–ఉమ్రి గ్రామాల మధ్య ఉన్న ఆరు కిలోమీటర్ల బీటీ రోడ్డు చాలా చోట్ల కోతకు గురైంది. ఇక ఖథ్‌గాం మీదుగా కామోల్ వెళ్లే రోడ్డు



పేండ్‌పెల్లి గ్రామ సమీపంలో కోతకు గురైన రోడ్డు

బురదను తలపిస్తోంది. రెండేళ్ల కిందట భారీ వర్షాలకు కామోల్ వరకు బీటీ రోడ్డు పూర్తిగా కోతకు గురైంది. ఇక భైంసా నుంచి ఖథ్‌గాం వరకు ఉన్న మట్టి రోడ్డు నడిచేందుకు వీలులేకుండా మారింది. వానల్‌పాడ్–పేండ్‌పెల్లి రోడ్డు పూర్తిగా గుంతలు తేలింది. భోసి ఎక్స్ రోడ్డు నుంచి సిరాల వెళ్లే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు అధ్వానంగా మారింది.

భారీ వర్షాలతో..

ఈ బీటీ రోడ్లపై రెండేళ్ల కిందట మొరం వేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. ఇటీవలి వర్షాలకు ఈ రోడ్లు మరింత గుంతలమయంగా మారిపోయాయి. ఈ రోడ్డు గుండా వ్యవసాయ భూములకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బీటీ రోడ్లపై నుంచే ఓవర్ లోడ్‌తో మొరం టిప్పర్లు, లారీలు వెళ్తుండటంతో మరింత గుంతలమయంగా మారుతున్నాయి.

మరమ్మతులు చేయించాలి..

మండలంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయిస్తే ఆయా గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది. పత్తి, సోయా తదితర పంట దిగుబడులు చేతికివచ్చిన తర్వాత రైతులు తమ పంట ఉత్పత్తులను భైంసా పట్టణానికి తీసుకొచ్చి విక్రయిస్తారు. అధికారులు స్పందించి పంట సీజన్ ప్రారంభానికి ముందే ఈ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు బాగు చేయాలి



దేగాం–ఇలేగాం గ్రామాల మధ్య ఉన్న బీటీ రోడ్డు బాగు చేయాలి. దేగాం వద్ద ఉన్న లోలెవల్ వంతెన చిన్నపాటి వర్షానికే మునుగుతుంది. ఇక 161 బీబీ నిర్మాణంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. 161బీబీ రోడ్డు నుంచి మా గ్రామానికి వచ్చే రోడ్డు కనిపించడం లేదు. అధికారులు గుంతల రోడ్డును బాగు చేయాలి.

– హరిదాస్, ఇలేగాం

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

భైంసాటౌన్: ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 86 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడారు. నేరస్తుల గుర్తింపులో కీలకంగా పని చేసే సీసీ కెమెరాలను ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. సైబర్ నేరాలు పెరిగాయని, అనవసర కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని కోరారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. గంజాయి, మైనర్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని.. ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు. గణేశ్, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ గోపినాథ్, ఎస్సై నవనీత్‌రెడ్డి, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

భైంసారూరల్: ప్రభుత్వ నిబంధనలకు లోబడి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. ఆదివారం భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ ప్రతిమలు ఏర్పాటు చేసే మండపాల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సమావేశంలో సీఐ నైలు, ఎస్సై శంకర్, ఆయా గ్రామాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



ప్రయోగాలు తిలకిస్తున్న ప్రబంధకారిణి సభ్యులు

భైంసాటౌన్: విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని శ్రీ సరస్వతి శిశుమందిరాల విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజ్ఞానమేలా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రయోగాలను ప్రదర్శించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు ఆవిష్కరణలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీధర్, కాశీనాథ్, నూకల సురేశ్, ప్రబంధకారిణి సభ్యులు రమేశ్ మాశెట్టివార్, తోట రాము, సుదర్శన్, శివకుమార్, శ్రీనివాస్, వేణుమాధవ్, నగేష్, రాజేశ్వర్, వందన, రాజ్‌కుమార్, ప్రధానాచార్యులు గంగాధర్, దేవేందర్, రాజు, నరేశ్, దత్తాద్రి, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

‘సర్వాయి’ని ఆదర్శంగా తీసుకోవాలి



పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, గౌడ సంఘం ప్రతినిధులు



మామడ: నివాళులర్పిస్తున్న గౌడసంఘం నేతలు

ముథోల్: రాజుల అరాచకాలపై పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆదివారం పాపన్నగౌడ్ 375వ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలను ఏకం చేసి పోరాడిన తెలంగాణ తొలి స్వయం పరిపాలికుడు పాపన్న అని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

దిమ్మదుర్తిలో..

మామడ: మండలంలోని దిమ్మదుర్తిలో ఆది వారం గౌడసంఘం ఆధ్వర్యంలో సర్దార్ స ర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం నాయకులు సురేందర్ గౌడ్, గంగాగౌడ్, రమణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చిన్నా గౌడ్ తదితరులున్నారు.

ఆంబోతుకు అంత్యక్రియలు



పూజలు చేస్తున్న గ్రామస్తులు

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర గ్రామంలో మృతి చెందిన ఆంబోతుకు ఆదివారం గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. మేలురకం దూడల కోసం గ్రామస్తులు ఊరి మీద ఆంబోతు పెంచుతున్నారు. ఈక్రమంలో అనారోగ్యానికి గురై మరణించింది. సంప్రదాయబద్ధంగా పూజలు చేసి పెద్ద చెరువు ప్రాంతంలో అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు మామిడి నారాయణరెడ్డి, అనిల్ పటేల్, ప్రశాంత్, గీజ భూమన్న, బండారి భూమన్న, సుదర్శన్, పెద్దోల్ల నర్సయ్య, నాయకులు నర్సయ్య, భాస్కర్, రమేష్‌గౌడ్, భైండ్ల సాయన్న, భోజన్న, నర్సారెడ్డి, లచ్చారెడ్డి తదితరులు ఉన్నారు.

మన సంస్కృతిని కాపాడాలి

కుంటాల: పౌరులందరూ దేశభక్తిని అలవర్చుకొని, మన సంస్కృతీ సంప్రదాయాలను విధిగా కాపాడాలని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సహ కార్యవాహ వరగంటి శ్రీని వాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కల్లూరులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) స్థాపించి వందేళ్ల ప్రయాణం పురస్కరించుకుని సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ, స్వభాష, స్వవేశం ఆచరిస్తూ స్వదేశీ వస్తువులనే వాడాలని కోరారు. శతాబ్ది సంవత్సరంలో ప్రతి గ్రామంలోకి వెళ్లి ఇంటింటా ఆర్‌ఎస్‌ఎస్ గురించి వివరించాలని సూచించారు. సమావేశంలో 18 గ్రామాల నుంచి 86 మంది స్వయం సేవకులు, కార్యవాహ అరుణ్‌రాజ్, ప్రచార ప్రముఖ్ మంగళ సుధాకర్, గ్రామ వికాస్ ప్రముఖ్ నాగమణి లింగన్న, జిల్లా గోసేవ ప్రముఖ్ కొత్తకాపు నారాయణ, ఖండ కార్యవాహ ఎనుగంటి నాగేశ్వర్, సహ కార్యవాహ దొంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధి ఓర్వలేకనే ఆరోపణలు’

ముథోల్: తాము చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఓ నాయకుడు తమపై చేస్తున్న తప్పుడు ప్రచారం ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ముథోల్ మండలాధ్యక్షుడు రావుల గంగారెడ్డి పేర్కొన్నారు. ముథోల్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఎడ్‌బిడ్‌లో తలెత్తిన సీసీ రోడ్డు వివాదంపై స్పందించారు. తాము రూ.62లక్షలతో సీసీ రోడ్డు నిర్మించి రెండు బోరుబావులను కూడా తవ్వించామన్నారు. ఇప్పటికీ గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు బిల్లును పంచాయతీరాజ్ అధికారులు ఆన్‌లైన్ చేయలేదని.. చేయని సీసీ రోడ్లకు మాత్రం రూ.ఏడు లక్షల పనికి ఆన్‌లైన్‌లో ఎఫ్‌టీవో జనరేట్ చేశారని తెలిపారు. నిర్మల్ పంచాయతీ రాజ్ కార్యాలయంలో తప్పిదంతోనే ఎడ్‌బిడ్ ఘటన జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ అధికారుల ఆదేశాల మేరకు ఎడ్‌బిడ్‌లో సీసీ రోడ్డు పనులు నిలిపివేస్తే కొందరు నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పంచాయతీరాజ్ కార్యాలయంలో అధికారులు కుట్రతో ఏఈఈపై నింద మోపారని ఆరోపించారు. ఈవిషయమై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కిషన్, కిషన్‌పటేల్, ఆత్మస్వరూప్, దిగంబర్, ఖాలీద్‌పటేల్, నగేశ్, అజీజ్, సుందర్‌యాదవ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

దస్తురాబాద్: మండలకేంద్రంలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ మూగజీవాలతోపాటు ఒకరిపై దాడి చేసింది. దస్తురాబాద్‌కు చెందిన కుచనపెల్లి అమ్ములు అనే ఐదేళ్ల చిన్నారిని కరవడంతో కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. రాత్రి కావటంతో పిచ్చి కుక్క ఎటు నుంచి వచ్చి దాడి చేస్తుందోననే భయంతో యువకులు గస్తీ తిరుగుతూ స్థానికులను అప్రమత్తం చేశారు. అధికారులు స్పందించి పిచ్చికుక్కల భారీ నుంచి రక్షించాలని మండలవాసులు కోరుతున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ఆదమరిస్తే అంతే..



ఖానాపూర్: ఖానాపూర్ నుంచి రాజూరా గ్రామానికి వెళ్లే మార్గంలో సింగాపూర్ సమీపంలో బీటీ రోడ్డు ఇటీవలి వర్షాలకు కోతకు గురైంది. ఇరుకురోడ్డు కావడంతో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘు, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఖానాపూర్, ఫోన్ నంబర్: 99123 87696

సత్యసాయి గ్రామోత్సవాలు

సారంగపూర్: మండలంలోని వంజర్ గ్రామ సత్యసాయినగర్‌లో సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యసాయి గ్రామోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజల అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడిని దూరం చేసేందుకు ప్రజలతో పోటీలు ని ర్వహించామని నిర్వాహకులు వంజర్ సత్యసాయినగర్ అభివృద్ధి కమిటీ నాయకులు వంజర్ రాజు పటేల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు



రాజేశ్

దస్తురాబాద్: మండలంలోని గొడిసీర్యాల గ్రామానికి చెందిన రత్నల రాజేశ్(25) ఈనెల 20న పని మీద జన్నారం వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. గత మూడు రోజులుగా కుటుంబసభ్యులు బంధువులు, చుట్టుపక్కల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఆదివారం యువకుడి తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

వాహనాలు తనిఖీ

కుంటాల: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్సై జీవన్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని కల్లూరు 61 జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సభ్యులకు సన్మానం

తానూరు: మండలంలోని బెల్‌తరోడా గ్రామంలో మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీ నాయకులను ఆదివారం ఆ సంఘం తాలూక అధ్యక్షుడు రోళ్ల రమేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, ఆ సంఘం లోకేశ్వరం మండలాధ్యక్షుడు మంద లింగన్న, నాయకులు చిన్న పొశెట్టి, భోజన్న, హన్మాండ్లు, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.